## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 17 ,( ప్రజాజ్యోతి ).



కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు.మజార్, శ్రావణ్ రెడ్డి, రమేష్, ఎస్ఎన్ రెడ్డి, రాజేశ్వర్, ఎస్. రమేష్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 18-3-2026 | పేజీలు: 16





# రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్తంగా ఉండాలి
- పోలీసు వ్యవస్థలో మతసామ రస్యాన్ని పెంపొందించే విధం గా పండుగల నిర్వహణ
- పోలీస్ హెడ్ కోటర్స్ లో ము స్లిం పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్ విందు
- సిబ్బందికి అందరికీ ముందు గా పండుగ శుభాకాంక్షలు తె లియజేసిన జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి)

రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక అని సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలని,పోలీసు వ్యవస్థలో మతసామరస్యాన్ని పెంపొం దించే విధంగా పండుగలు జ రుపుకోవాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ముస్లిం పోలీస్ సిబ్బంది కి ఏ ర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ మాసం క్రమశిక్షణకు భ్రాతృత్వానికి ప్రతిక అని తెలి యజేశారు. సిబ్బంది అందరూ సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలని, శాంతి సామరస్యాలతో సంతో షకర జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పో లీసు వ్యవస్థలో మత సామ రస్యాన్ని పెంపొందించే విధం గా పండుగల నిర్వహణ చేప ట్టడం జరుగుతుందని తెలి పారు. ఈ సందర్భంగా ప్రార్థన లో అనంతరం ఉపవాస దీక్షల ను విరమించారు. కలిసికట్టు గా ప్రజల సేవల కోసం శాంతి భద్రతలను పరిరక్షిస్తూ కృషి చేద్దామన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి భోజన కా ర్యక్రమాన్ని నిర్వహించి పాల్గొ న్నారు. సిబ్బంది అందరికీ ముందుగానే పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు బి సురేందర్ రావు, పి మౌ నిక, డిఎస్పీలు పోతారం శ్రీని వాస్, ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, పట్ట ణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో గ్యాస్ సిలిండర్ ల కొరత లేదు

జిల్లా ప్రతినిధి ,మార్చ్ 17 ,( ప్రజాజ్యోతి )

జిల్లాలో డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. అన్ని గ్యాస్ ఏజెన్సీలలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకున్నవారికి నిర్ణీత సమయంలోపల సిలిండర్లను ప్రజలకు డోర్ డెలివరీ చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు ఎవరికైనా గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 91005 77132 ను సంప్రదించవచ్చునని వివరించారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీ లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు సరిపడినన్ని సిలిండర్లను సాఫీగా పంపిణీ చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు గ్యాస్ కొరత అని వస్తున్న అసత్య వార్తలను, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# విద్య భవిష్యత్తును మార్చగలదు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

- నాటు వైద్యాన్ని నమ్మకుండా, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలి
- సిరికొండ మండలం కుంటగూడ గ్రామంలోని పాలవాగు హా మ్లెట్ లో ఉచిత వైద్య శిబిరం
- ప్రతి ఒక్కరూ గంజాయి ని ర్మూలనపై జిల్లా పోలీసులకు సహకరించాలి
- ఆదిలాబాద్ నుండి విచ్చేసిన నిష్ణాతులైన ప్రైవేటు వైద్య నిపుణులు
- అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు పా టించాలి
- వైద్య శిబిరం లో పాల్గొన్న కుం టగూడ, పాలవాగు గ్రామాల 100 ఆదివాసి గిరిజన ప్రజలు
- జనరల్ ఫిజిషియన్, గ్యాస్ట్రో, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్త మాలజీ, డెంటల్ లలో ఉచిత వైద్య సేవలు
- కంటి సమస్యలు ఉన్నవారికి ఆదిలాబాద్ లో శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయిస్తానని హామీ

# బ్యాడ్మింటన్ పోటీలలో మెరిసిన యువతి



**మంచిర్యాలప్రతినిధి మార్చి17(ప్రజాజ్యోతి):** శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో చదువుతున్న దేవల్ల శ్రావణి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది.ఇండోనేషియాలో జరిగిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో భారతదేశం తరఫున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం ద్వారా ఆమె అసాధారణ ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ "మా శ్రీ హర్ష డిగ్రీ కళాశాలలో చదువుతూ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తరఫున పోటీపడి గోల్డ్ మెడల్ సాధించిన దేవల్ల శ్రావణి మా కళాశాలకు గర్వకారణం. ఆమె సాధించిన విజయంతో దేశానికే వన్నె తెచ్చింది. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఒలింపిక్స్‌లో కూడా తన ప్రతిభను ప్రదర్శించాలని ఆశిస్తున్నాం" అని అభినందించారు.దేవల్ల శ్రావణి విజయంతో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.తనతో కలిసి చదువుతున్న మిత్రులు ఆమె సాధనపై గర్వపడుతూ అభినందనలు తెలిపారు. కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని శ్రావణి నిరూపించిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి,తనుగుల శ్రావణ్, ప్రిన్సిపాల్ ఆరెల్లి అనిత,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.దేవల్ల శ్రావణి సాధించిన ఈ విజయం కేవలం ఒక విద్యార్థి విజయమే కాకుండా, యువతకు స్ఫూర్తిగా నిలిచే ఘనత.ఆమె కృషి,పట్టుదల మరెందరికో మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పడంలో సందేహం లేదు.

# సమస్యల పరిష్కారానికి దిక్కెవరు!

**మంచిర్యాలరూరల్ మార్చి17(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56 వ డివిజన్ ప్రస్తుతం పలు మౌలిక సదుపాయాల సమస్యలతో సతమతమవుతోంది. రోజురోజుకు పెరుగుతున్న ఈసమస్యలు ప్రజల దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ముఖ్యంగా డివిజన్‌లోని రహదారుల పరిస్థితి దయనీయంగా మారింది.రోడ్లన్నీ గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ గుంతల్లో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇంకా ఒక ప్రధాన సమస్య పెద్ద పోచమ్మ చెరువు పరిసరాల్లో కనిపిస్తోంది.చెరువు చుట్టూ చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల ఆ ప్రాంతం అస్వచ్ఛంగా మారింది.ప్లాస్టిక్ వ్యర్థాలు,గృహ చెత్త ఎక్కడికక్కడ పడేయడంతో చెరువు నీరు కూడా కాలుష్యానికి గురవుతోంది.దీనివల్ల చెరువు నుంచి దుర్వాసన వెదజల్లుతూ,సమీప నివాసులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది.ఈ చెరువు ఆవరణలో స్థానికులు వాకింగ్,వ్యాయామం కోసం ఉపయోగించే ప్రదేశంగా ఉండేది.కానీ ప్రస్తుతం చెత్త కారణంగా అక్కడికి వెళ్లడానికి కూడా ప్రజలు వెనుకాడుతున్నారు.ఉదయం సాయంత్రం వాకింగ్‌కు వెళ్లే వాకర్లు,వృద్ధులు ఈ పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో డివిజన్‌లో వీధి కుక్కల సమస్య కూడా తీవ్రంగా పెరిగింది.గుంపులుగా తిరిగే కుక్కలు రాత్రివేళల్లో ప్రజలను భయపెడుతున్నాయి.చిన్నపిల్లలు బయట ఆడుకోవడానికి కూడా తల్లిదండ్రులు భయపడుతున్నారు.ఈ సమస్యలన్నింటి కారణంగా 56వ డివిజన్‌లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 99 రోజుల స్పెషల్ డ్రైవ్ భాగంగా అధికారులు తక్షణమే స్పందించి రహదారుల మరమ్మత్తులు చేపట్టడం,చెత్త నిర్వహణను కట్టుదిట్టం చేయడం,చెరువు పరిసరాలను శుభ్రపరచడం,వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవడం అవసరం.ప్రజలు కూడా తమ బాధ్యతగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్త పడాలి.అధికారులు మరియు ప్రజలు కలిసి పనిచేస్తేనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.56 వ డివిజన్ అభివృద్ధి చెందాలంటే తక్షణ చర్యలు అవసరం.



# జన్మభూమి" పేరుతో కార్మిక శ్రమ దోపిడీ నిలిపివేయాలి

**మంచిర్యాల, 17, మార్చి (ప్రజా జ్యోతి):** "జన్మభూమి" పేరుతో కొనసాగుతున్న కార్మిక శ్రమ దోపిడీని తక్షణమే నిలిపివేయాలని, సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మరియు శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7 గని వద్ద మంగళవారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో "భాయి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడమే లక్ష్యమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావుతో పాటు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు గరిగే స్వామి, తిరుపతి రాజు (మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి), పేరం రమేశ్ (ఈ అండ్ ఎం ఇంచార్జ్) గనిని పర్యటించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం గని మేనేజర్‌తో సమావేశమై పలు సమస్యలను వివరించగా, మేనేజర్ సానుకూలంగా స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు కార్మికుల ప్రధాన సమస్యలను వివరించారు. టబ్ రిపేర్ సెక్షన్‌లో నాణ్యమైన డాబర్ పట్టీలు అందించాలని, కాలం చెల్లిన టబ్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. టైండాల వారికి కొత్త చైన్ బ్లాక్స్ అందించడంతో పాటు ఈ అండ్ ఎం విభాగ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.





# గురుకుల కళాశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల, 17,మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో ఫైర్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ ఆర్. రమేష్ బాబు, ఫైర్‌మన్ సిహెచ్. చందర్ లు మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్నిమాపక యంత్రాలను సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. వంట గదుల్లో గ్యాస్ సిలిండర్లను తరచుగా తనిఖీ చేయాలని సూచించారు.

అదేవిధంగా సినిమా థియేటర్లు, షాపింగ్ మాల్స్ వంటి జనసమ్మర్ధ ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు గాయపడిన వారిని ఎలా రక్షించాలనే విషయాన్ని ప్రదర్శన రూపంలో వివరించారు. అగ్ని ప్రమాదాల సమయంలో సీపీఆర్ (సిపిఆర్ ) చేయడం వంటి ప్రాథమిక చికిత్స విధానాలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మాట్లాడుతూ, ఫైర్ సేఫ్టీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ 1వ వార్డులో జాడి వినోద్ కుమార్ సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి::** ఆసిఫాబాద్ పట్టణంలోని 1వ వార్డు ప్రాంతంలో కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ తన వ్యక్తిగత నిధులతో వీధి దీపాల ఏర్పాటును పూర్తి చేసి స్థానిక ప్రజల మధ్య ప్రశంసలు పొందుతున్నారు. వార్డు ప్రాంతంలోని కొన్ని వీధులు రాత్రిపూట చీకటిలో మిగిలిన కారణంగా పాదచారులు, విద్యార్థులు, వృద్ధులు సైతం సురక్షితంగా గమనం చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచి, జాడి వినోద్ కుమార్ తన సొంత ఖర్చుతో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యకలాపం ద్వారా రాత్రి సమయంలో వీధులు వెలిగిపోవడంతో పాదచారులు భద్రత పెరగడం, వాహన రాహదారులు సులభంగా కనబడడం వంటి లాభాలు సాధ్యమయ్యాయి. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చాలా సంతోషంగా స్వీకరించారు. వారు కౌన్సిలర్ చర్యను ప్రశంసిస్తూ, "ఇలాంటి వ్యక్తిగత ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా ప్రజలకు నేరుగా లాభం లభించడం అత్యంత సంతృప్తికరంగా ఉంది" అని తెలిపారు. జాడి వినోద్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజల భద్రత మరియు వార్డులో సౌకర్యాలను పెంచడం నా ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా చేపడతాను" అని పేర్కొన్నారు.



ఈ సొంత ఇనిషియేటివ్ స్థానిక పాలనలో వ్యక్తిగత బాధ్యత మరియు నాయకత్వం ఎంత కీలకమో చూపిస్తోంది. వీధి దీపాల ఏర్పాటు ద్వారా స్థానికులు రాత్రిపూట సురక్షితంగా తిరగవచ్చు, అలాగే వార్డు అభివృద్ధి క్రమంలో మరిన్ని కార్యక్రమాలు తీసుకురావడానికి ప్రేరణ లభిస్తోంది.

# ప్రకృతి వ్యవసాయ సాగుతో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం





**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మంచిర్యాల, 17, మార్చి ( ప్రజా జ్యోతి ):** ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అ న్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన జాతీయ మిషన్ ఫర్ ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సహజ సిద్ధమైన సేంద్రియ ఎరువులు, సంప్రదాయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధ్యమవుతాయని, ప్రజలకు నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన మార్గదర్శకాలు అందించి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహిస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని దశాబ్ద కాలం పాటు విస్తృతంగా అమలు చేయనున్నట్లు వెరు.జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, ప్రకృతి వ్యవసాయ రైతు కొట్టె రవీందర్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 రైతు వేదికలలో మొత్తం 1,875 మంది రైతులతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉన్నారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

**మంచిర్యాల, మార్చి 17 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా శిబిరానికి వచ్చిన జిల్లా వైద్యశాఖ అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన డీఎంహెచ్ఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ఆశా వర్కర్ల సమస్యలను విని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. సమ్మక్క మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లిస్తామని, అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ తో జరిగిన చర్చల్లో 50 లక్షల ఇన్సూరెన్స్, ప్రమాద భీమా సౌకర్యం, మృతిచెందిన సందర్భంలో 50 వేల సహాయం అందిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు



చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు కనీసం 18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైనది కాదన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జీతాలు, లెప్రసీ, ఎండిపి బకాయిలను వెంటనే చెల్లించాలని, ఏఎన్సీ టార్గెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, ఉపాధ్యక్షులు పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు, జిల్లాలోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# శాలువాతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**మంచిర్యాల, 17,మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ని నూతనంగా నియమితులైన సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ దేవసాని, బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్పుల రోహిత్, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కె. తిరుపతి లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి, చెన్నూరు మండలాల కో-కోఆర్డినేటర్లు కలిసి సోషల్ మీడియా విధి విధానాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై జిల్లా అధ్యక్షుడు వివరణ ఇచ్చారు. జిల్లాలోని ప్రతి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అలాగే ప్రజా ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్న వారిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కె. తిరుపతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు.




# అగ్ని ప్రమాదాలపై అవగాహన.

**జన్నారం,మార్చ్17(ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లమ పాఠశాలలో మంగళవారం రోజున మండల ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ సందర్భంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,ఒకవేళ అనుకోకుండా సంభవించిన గానీ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు మండల ఫైర్ అధికారి శ్రీనివాస్ క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ సతీష్, టెక్నికల్ ఫైర్ ఫైటర్లు వినోద్ ,ప్రశాంత్ ఫైర్ ఫైటర్ కళ్యాణ్, పాఠశాల కరస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు త్రాగి యువకుడు ఆత్మహత్య

**ఆసిఫాబాద్, మార్చ్ 17 ప్రజా జ్యోతి:** సాలెగూడ గ్రామానికి చెందిన బామనే రాకేష్ (24, ఫెర్టిలైజర్ షాపు వర్కర్) మద్యం సమస్య మరియు ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. రిపోర్ట్ ప్రకారం, రాకేష్ 16.03.2026 రాత్రి 09:30 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లాడు. తదుపరి ఉదయం 17.03.2026 సుమారు 05:00 గంటలకు, చిన్నమ్మ విమలబాయి అతని మృతదేహాన్ని గ్రామంలోని చింత చెట్టు వద్ద గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులు మరియు పక్కన నివసించే వ్యక్తులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు పరిశీలించిన ఫలితాల్లో, అతను అప్పటికే మరణించారని ధృవీకరించబడింది. మృతుడి తండ్రి బామనే రామచందర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ప్రాథమిక విచారణలో, రాకేష్ మోనోసిల్ క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించబడింది అని స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. బాలాజీ వర ప్రసాద్ తెలిపారు.

# దండేపల్లి పాఠశాల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**దండేపల్లి,మార్చి17(ప్రజాజ్యోతి ):** మండలంలోని 9 ప్రాథమిక పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు మంగళవారం విజ్ఞాన యాత్రలో భాగంగా పలు పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కోటిలింగాల, గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాలను ఉపాధ్యాయులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా క్షేత్రాల చారిత్రక విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేశ్వరరావు, సెక్రటరీ బుచ్చన్న, సీఆర్పీ నరసయ్య,15 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రత్యక్షంగా చారిత్రక కట్టడాలను చూడటంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత విజయవంతం

**మంచిర్యాల, 17,మార్చి ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా మంచిర్యాల పట్టణంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్ ఆధ్వర్యంలో 40, 47వ డివిజన్లలో "మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" పేరిట స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కూడా పాల్గొన్నారు. మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళిక మేరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మార్గదర్శకత్వంలో పట్టణంలోని 60 డివిజన్లలో శుభ్రత కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌కు ముందే అధికారులు ప్రాంతాలను సందర్శించి సమస్యలను గుర్తించి, రెండు రోజుల్లో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 47వ డివిజన్‌లో వెంకట సాయి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, నీటి లీకేజీలు, సీసీ రోడ్ల మరమ్మత్తులు వంటి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపడుతున్నామన్నారు. రాళ్లవాగు



పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, "ప్రజల వద్దకు ప్రజల పాలన" లక్ష్యంతో అన్ని డివిజన్లలో శుభ్రత పాటించడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త తొలగింపు సమస్యలు ఉన్నాయని, సిబ్బంది కొరతపై ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు.

# నికోడే యాదవ్ పేరుతో ఉన్న భూమిని అక్రమంగా నికోడే మాధవ్ పేరుతో రికార్డులు

- వీరి భూమికి సంబంధించిన వారసత్వ ప్రక్రియ నిలిపివేసిన వాంకిడి తహసిల్దార్
- బాధితులుఆర్డీవోకుఫిర్యాదు చేసినప్పటికీ స్పందించక పోవడంతో
- అడ్వకేట్ ను సంప్రదించగా న్యాయవాది జావిద్ అలీ తో కలిసి జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన భూ బాధితులు
- నిరక్షరాస్యులైన రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని సమస్యను త్వరగా పరిష్కరించకపోతే
- హైకోర్టును ఆశ్రయిస్తాం లాయర్ జావిద్ అలీ ఖాన్

**మార్చ్ 17, సిర్పూర్ (టి) నియోజకవర్గం,ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా, వాంకిడి మండలం, నుకేవాడ గ్రామ శివారులో భూమి రికార్డులకు సంబంధించిన ఒక గంభీరమైన సమస్య వెలుగులోకి వచ్చింది. నికోడే యాదవ్ కుటుంబానికి చెందిన సుమారు 5 ఎకరాల భూమిని ఇతరుల పేరున అక్రమంగా పట్టా మార్చినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, 197475 సంవత్సరాల నుండి నికోడే యాదవ్ పేరుతో రికార్డులు ఉండగా, 2018 సంవత్సరంలో అక్రమంగా నికోడే మాధవ్ పేరుతో పాస్‌బుక్ అదేవిధంగా భూమి రికార్డుల్లో మార్పిడి చేశారని బాధితులు తెలిపారు. అంతేకాకుండా వాంకిడి తహసిల్దార్ ఉద్దేశపూర్వకంగా వీరి భూమికి సంబంధించిన విరాసత్ (వరసత్వ) ప్రక్రియను నిలిపివేశారని కూడా బాధితులు ఆరోపించారు.ఈ విషయంపై బాధితులు ఇప్పటికే ఆర్డీఓ కు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని,స్పందించ డం లేదని పేర్కొన్నారు.దీంతో మళ్లీ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... అధికారులు పాత భూమి రికార్డులను పరిశీలించి అక్రమ మార్పులను వెంటనే రద్దు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా బాధితులు న్యాయవాది జావీద్ అలీ



ఖాన్ ను సంప్రదించగా, వెంటనే స్పందించిన అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్ బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్‌లోఅర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జావీద్ అలీ ఖాన్ మాట్లాడుతూ..కోర్టు బయట పరిష్కారం అయ్యే పనులను కావాలని రెవెన్యూ సిబ్బంది నిరక్షరాస్యులైన రైతు లను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు.సమస్యకు త్వరిత గతినపరిష్కారం చేయకపోతే హైకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని లాయర్ జావిద్ అలీ ఖాన్ హెచ్చరించారు.



# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**జన్నారం,మార్చ్17(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయడంలో విఫలమైందని మంగళవారం రోజున మండల బీజేపీ అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో తహశీల్దార్ రామ్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసా,మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి వంటి కీలకమైన వాగ్దానాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజల పక్షాన బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి,కొంతం శంకరయ్య,బద్రి నాయక్,వెయికండ్ల రవి, రమేష్ గౌడ్,సంతోష్ నాయక్, పిట్ట రాజారావు ,తదితరులు పాల్గొన్నారు

# దండేపల్లిలో బిజెపి మండల శిక్షణ తరగతులు ప్రారంభం

దండేపల్లి, మార్చి17(ప్రజాజ్యోతి) :మండల కేంద్రమైన ముత్యంపేటలోని ఏఎల్ఆర్ గార్డెన్‌లో బిజెపి మండల స్థాయి రెండు రోజుల శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రఘునాథ్ గారు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాల కోసం, దేశాభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ అని కొనియాడారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకే ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బందెల రవి గౌడ్, గోపతి రాజయ్య, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలు:

**బెజ్జూర్ మార్చి 17(ప్రజాజ్యోతి):** బారెగూడ గ్రామంలో పశువుల కు గాలి కుంటు వ్యాధి టీకాలు పశువైద్యాధికారి రాకేష్ బారేగూడ సర్పంచ్ తేలి సుశీల మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గాలికుంటు వ్యాధి టీకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ



చేస్తుందని, రైతులు పశువులకు టీకాలు వేయించి పశువులను కాపాడుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ పశువైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ కుడిమత జితేందర్, గోపాలమిత్ర మనోహర్, రైతులు పాల్గొన్నారు.

# శాలువాతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**సోషల్ మీడియా బలోపేతంపై దృష్టి పెట్టాలని పిలుపు**



**మంచిర్యాల, 17,మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ని నూతనంగా నియమితులైన సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ దేవసాని, బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్పుల రోహిత్, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కె. తిరుపతి లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి, చెన్నూరు మండలాల కో-కోఆర్డినేటర్లు కలిసి సోషల్ మీడియా విధి విధానాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై జిల్లా అధ్యక్షుడు వివరణ ఇచ్చారు. జిల్లాలోని ప్రతి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అలాగే ప్రజా ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్న వారిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ దేవసాని మాట్లాడుతూ, సోషల్ మీడియాలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని, అసత్య ప్రచారాలను ఖండించాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కె. తిరుపతి మాట్లాడుతూ, శాలువాతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, చెన్నూరు మండలాల కోఆర్డినేటర్లు చింతల రాజకుమార్, చిలుముల సాయికుమార్, గాండ్ల కుమార్ పటేల్, తోడేటి ప్రశాంత్ కుమార్, ముడిమడుగుల మహేందర్, గోడిసెల మల్లికార్జున్, కాశిపేట సతీష్ కుమార్, రాళ్లబండి అనిల్ కుమార్, మాయ తిరుపతి యాదవ్, దాసరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ బకాయిలు వెంటనే చెల్లించాలి



**మంచిర్యాల, 17, మార్చి (ప్రజా జ్యోతి):** పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌కు సంఘం తరపున వినతి పత్రం అందజేశారు.రామగుండం-1 ఇల్లందు క్లబ్‌లో నిర్వహించిన సింగరేణి అన్ని ఏరియాల అధికారుల సంఘం ప్రతినిధుల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జీఎంకు వినతి పత్రం సమర్పించారు. కోల్ ఇండియాలో జనవరి నుంచి అమల్లోకి వచ్చిన పే అప్‌గ్రేడేషన్‌ను సింగరేణిలో కూడా వర్తింపజేయాలని, 2022-2023 మరియు 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పెండింగ్ పీఆర్పీ బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు కోరారు. అదేవిధంగా ఐఐటీ, ఐఐఎంలో చదువుతున్న ఉద్యోగుల పిల్లలకు అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అధికారుల పిల్లలకు కూడా వర్తింపజేయాలని, ఉద్యోగుల మాదిరిగానే అధికారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చార్జ్‌షీట్‌లను త్వరితగతిన పరిష్కరించి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఇప్పటికే శాంతియుతంగా నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇకనైనా సమస్యలను పరిష్కరించ కపోతే సమ్మెకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 31 నుంచి ఎప్పుడైనా సమ్మె ప్రారంభించే అవకాశముందని హెచ్చరించారు. యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరించి ఆందోళనలకు తావులేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డితో పాటు సెక్రటరీ మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ మహేష్, జాయింట్ సెక్రటరీలు భీమన్న, సంపత్, ట్రెజరర్ పద్మ, జాయింట్ ట్రెజరర్ లోక్నాథ్ రెడ్డి, వివిధ గనుల మేనేజర్లు, విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# వాంకిడి మండలంలోని గ్రామాలకు నిధులు సక్రమంగా అందడం లేదని సర్పంచులు ఆవేదన

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని పలు గ్రామాలకు ఎంపీ నిధులు, ఈజీఎస్ (వీ+చీ=జు+టా), ఎమ్మెల్యే నిధులు మరియు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే ఇతర అభివృద్ధి నిధులు సక్రమంగా అందడం లేదన్న స్థానిక సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చర్చ వేదికలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు చునర్కర్ సతీష్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి మంజూరు కావాల్సిన నిధులు సమయానికి అందకపోవడంతో పలు అభివృద్ధి పనులు నిలిచిపోవడం, ప్రజలకు అందాల్సిన మౌలిక వసతులు ఆలస్యమవుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమావేశంలో వాంకిడి మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు నిధులు సమానత్వంతో అందించాలి అని పేర్కొని, అవసరమైతే మరింత ఇతర చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సమావేశానికి కోట్నాక జంగు, బెండరె కృష్ణాజి, గెడం సునీత, తాటి కుమారి వంటి పంచాయతీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. సర్పంచుల సంఘం అభ్యంతరకర పరిస్థితులపై ప్రభుత్వం, ఎంపీ/ఎమ్మెల్యే కార్యాలయాలు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఒకటిగా డిమాండ్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే మరింత చర్యలు తీసుకోవాలని సర్పంచ్లు కోట్నాక జంగు, బెండరె కృష్ణాజి, గెడం సునీత, తాటి కుమారి,నిర్ణయించారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి : కార్పొరేటర్ వేల్పుల రవీందర్

**మంచిర్యాల, 17, మార్చి ( ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ ఆర్కే8 కాలనీ ప్రాథమిక పాఠశాలను 7వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల మమతరవీందర్ మంగళవారం సందర్శించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ ఆశీస్సులతో మున్సిపల్ మేయర్ ధర్ని మధుకర్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వేల్పుల రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, 7వ వార్డు ఇంచార్జ్ చిలుక మల్లేష్, సీనియర్ నాయకులు చిలుముల రాయమల్లు, పొట్లపల్లి శ్రీరాములు, బండి తిరుపతి, మోతే కాంతయ్య, మహిళా నాయకురాలు కొప్పర్తి రాజేశ్వరి, తాండ్ర శారద, జ్యోతి తదితరులు కలిసి నర్సరీ విద్యార్థులకు 20 కుర్చీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు మరియు పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ మధ్యాహ్న భోజనం చేశారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి :** సిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలోని బంబర గ్రామపంచాయతీ పరిధిలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు టీకాలు వేశారు. అలాగే గ్రామ వార్డు సభ్యుడు శైలేష్, గ్రామస్తులు జాడే దత్తు, రాము, తిరుపతి, ఆనందరావు తదితరులు హాజరయ్యారు. ఈ టీకాల కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు కలిగే ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్కేన్యూటెక్ గనిలో సమస్యలపై ఎఐటియుసి ధర్నా, మెమోరాండం సమర్పణ

**మంచిర్యాల, 17,మార్చి :** సింగరేణి వ్యాప్తంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఇచ్చిన పిలుపు మేరకు ఆర్కేన్యూటెక్ గనిలో పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యల పరిష్కారం కోసం మంగళవారం గని మేనేజర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, ఏరియా కార్యదర్శి సంపత్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ ధర్నాలో పిట్ సెక్రటరీ ఆకుల లక్ష్మణ్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సకినాలు నరసయ్య, అసిస్టెంట్ సెక్రటరీ మద్రి సందీప్ కుమార్ పాల్గొన్నారు. అలాగే సంఘం నాయకులు సదానందం, చిలుక రామచందర్, వెంకటేశ్వర్లు, క్రిస్టోఫర్, శంకరయ్య, నారాయణ, అజయ్, శ్రీకాంత్, ఉదయ్, మల్లేష్, కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్ కమిటీ సభ్యులు, షిఫ్ట్ కార్యదర్శులు, పిట్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య ముగిసిన మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ అంత్యక్రియలు

**దండేపల్లి, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వగ్రామమైన దండేపల్లి మండలం లింగాపూర్ లో బంధుమిత్రులు, రాజకీయ నాయకుల అశ్రునయనాల మధ్య ముగిశాయి. సోమవారం ఆయన మృతి చెందిన విషయం తెలియడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి. మంగళవారం జరిగిన అంతిమయాత్రలో రాష్ట్ర స్థాయి రాజకీయ నాయకులు భారీగా పాల్గొన్నారు. గోవింద్ నాయక్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించిన వారిలో మాజీ మంత్రులు తాటిపర్తి జీవన్ రెడ్డి, జోగు రామన్న, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఉన్నారు. అలాగే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**ప్రజా నాయకునిగా చిరస్మరణీయుడు:**

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గోవింద్ నాయక్ ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో



పాలుపంచుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. "ఏ పార్టీలో ఉన్నా అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిత్వం ఆయనది. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

అనంతరం నేతలు గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి కడసారి వీడ్కోలు పలికారు

# రఘుపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 తోఫాల పంపిణీ

**మైనార్టీలు ఆనందంగా పండుగ జరుపుకోవాలి: విశ్వ ప్రసాద్**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి** రఘుపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మైనార్టీలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని తోఫాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సౌజన్యంతో మాజీ డిసిసి కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాజీ డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ముస్లిం పండగను ఘనంగా జరుపుకునేలా చేయాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ద్వారా తోఫాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీలకు మొత్తం 200 తోఫాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మైనార్టీలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తోఫాల



పంపిణీ కార్యక్రమానికి మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు రావర్తి కార్తీక్, జాడి వినోద్, కామ్రే భాగ్యలక్ష్మి, పంచాయతీ సర్పంచ్ టేకం గంగారాం, వార్డు సభ్యులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా మైదానం శుభ్రతపై ప్రత్యేక దృష్టి

**రంజాన్‌కు ముందస్తు ఏర్పాట్లు.. పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఆకాష్**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి :** ముస్లింల పవిత్ర పండుగ ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)ను పురస్కరించుకుని ఆసిఫాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్ సాలం బీన్ అహ్మద్ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. ఖఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ పండుగ నమాజ్‌కు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మంచినీటి సదుపాయం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. పండుగ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఈద్గా మైదానాన్ని సిద్ధం చేస్తామని మున్సిపల్ యంత్రాంగం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ ఎంవీటీసీకి ప్రథమ బహుమతి

**బీసీ అసోసియేషన్ సన్మానం**

**మంచిర్యాల, 17, మార్చి ( ప్రజా జ్యోతి):** సింగరేణి స్థాయిలో నిర్వహించిన 2025 వార్షిక సేఫ్టీ పోటీలలో శ్రీరాంపూర్ ఎంవీటీసీ ప్రథమ బహుమతి సాధించడం విశేషంగా నిలిచింది. ఈ విజయంతో ఈ ప్రాంతంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ విజయాన్ని సాధించడానికి కృషి చేసిన ఎంవీటీసీ మేనేజర్ కమరుద్దీన్ ను సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ తరఫున మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శులు బారపాటు మారుతి, బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్, జాయింట్ సెక్రటరీ కొట్టె శ్రీకాంత్, ఎస్ఆర్పీ-3 బీసీ పిట్ సెక్రటరీ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా కోసం బూత్ స్థాయి ఏజెంట్లు అవసరం

**( జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 17,మార్చి (ప్రజా జ్యోతి):** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఖచ్చితమైన, పొరపాట్లు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు దేశ్‌పాండే తదితరులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో త్వరలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని 2025 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేసి తప్పులేని జాబితా సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్లు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. నియమిత ఏజెంట్లకు గుర్తింపు కార్డులు కూడా జారీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే డబుల్ ఓటు ఉన్న వారు స్వచ్ఛందంగా ఒక ఓటును తొలగించుకోవాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హోటళ్లపై పోలీసులు దాడి గ్యాస్ సిలిండర్లు స్వాధీనం, కేసు నమోదు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని హోటళ్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో మంగళవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ చర్యలు స్థానిక ప్రజల భద్రతను కాపాడటం, గ్యాస్ వినియోగ నియంత్రణను పటిష్టం చేయడమే లక్ష్యంగా చేపట్టబడ్డాయి. పోలీసుల తనిఖీలలో, గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్న రెండు హోటళ్లు గుర్తించబడ్డాయి. ఈ హోటళ్లపై కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి రెండు గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. వాంకిడి పోలీస్ స్టేషన్‌లోని ఎస్సై మహేంద్ర మాట్లాడుతూ, "నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను వాణిజ్య విధంగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవు. సౌభాగ్యవశాత్తూ మేము ఈ ఆచరణను ముందే గుర్తించాము. స్థానికుల భద్రత మా ప్రధాన కర్తవ్యం" అని చెప్పారు. పోలీసుల దృష్టిలో,



ఇలాంటి ఆకస్మిక తనిఖీలు స్థానిక వ్యాపారాల్లో గ్యాస్ వినియోగ నియంత్రణను మరింత కుదింపుచేయడం, ప్రజలకు ప్రమాదాలను తగ్గించడం వంటి ప్రయోజనాలను కలిగిస్తాయి. ఇప్పటివరకు మరికొన్ని హోటళ్లు, బేకరీలు తనిఖీలకు లోనయ్యాయని, పోలీసులు పర్యవేక్షణను కొనసాగిస్తుండటం గమనార్హం.

# మరణంలోనూ మహోపకారం..!

**రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి**

**దుఃఖంలోనూ కూతురు గొప్ప నిర్ణయం**

**తల్లితండ్రుల నేత్రాలు దానం**

**నలుగురికి చూపునిచ్చిన దంపతులు**

**మంచిర్యాల, 17,మార్చి ( ప్రజా జ్యోతి ):ద**ఒక్కసారిగా కోల్పోయిన ఆవేదనడ గుండెను ముక్కలుగా చేసే దుఃఖంద అయినా సమాజ హితం కోసం ఓ కూతురు తీసుకున్న మహత్తర నిర్ణయం ప్రతి ఒక్కరి మనసును కదిలిస్తోంది. కన్నీటి మధ్య వెలుగులు పంచిన ఈ ఘటన మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బిల్డర్, లయన్స్ క్లబ్ పీజేసీ ప్రతినిధి ఎడ్ల శ్రీనివాస్, ఆయన భార్య ఎడ్ల రజిత మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. బసంత్ నగర్ సమీపంలో కల్వర్టును వారి కారు ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ విషాద వార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం దంపతుల పార్థివదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. తల్లిదండ్రుల అకాల మరణం ఆ కుటుంబంలో తీరని లోటును మిగిల్చింది. ఇలాంటి తీవ్ర విషాదంలోనూ ఎంబీబీఎస్ చదువుతున్న వారి కూతురు రిషిత చూపిన మనోధైర్యం అందరినీ ఆలోచింపజేసింది. "తల్లిదండ్రులు ఇక లేరుడ కానీ వారి చూపులు నలుగురి జీవితాల్లో వెలుగులు నింపాలి" అనే భావనతో ఆమె తల్లితండ్రుల నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకుంది. పెద్దపల్లి లయన్స్ క్లబ్ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జాతీయ ప్రధాన కార్యదర్శి చి. లింగమూర్తి సమన్వయంతో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో దంపతుల నేత్రాలను పెద్దపల్లి ప్రభుత్వ



ఆస్పత్రిలో స్వీకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రాలు నలుగురికి చూపునిచ్చేలా ఉపయోగపడనున్నాయి. తల్లిదండ్రులను కోల్పోయిన విషాదంలో కూడా మరో నలుగురి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆలోచనతో రిషిత తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, భద్రేశం, ఎడ్ల రమేష్, కొవ్వూరి శ్రీనివాస్, కొల్లూరి సత్యనారాయణ, పూరేళ్ళ రాజేందర్, రవితేజ, రమాదేవి, పెద్దపల్లి లయన్స్ క్లబ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ కావేటి రాజగోపాల్, టీ.వి. రావు, డాక్టర్ విజయ్, కావేటి శ్రీనివాస్ రావు, ఉదారీ చంద్రమోహన్, రాజేంద్రప్రసాద్, జే.పీ. చౌడా, పున్నం చందు, తన్నీరు మధుకర్, అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, వెల్ది కవిత అనంతరాములు తదితరులు రిషితను అభినందించారు.

# రాజీవ్ యువ వికాసంను అమలు చేయాలి

**బోథ్, మార్చి 17 (ప్రజా జ్యోతి):** రాజీవ్ యువ వికాసమును వెంటనే అమలు చేయాలని బీమ్ ఆర్మీ అధ్యక్షుడు ప్రవీణ్ భగత్ మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోనాల మండల కేంద్రంలో భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ పథకం పేరుతో దరఖాస్తులు తీసుకోవడం తప్ప, యూనిట్లు మంజూరు చేయడం, బ్యాంక్ లోన్లు ఇవ్వడం, సబ్సిడీలు విడుదల చేయడం వంటి అసలు అమలు ప్రక్రియ ఎక్కడా కనిపించడం లేదు అని విమర్శించారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు యువత పరిస్థితి ఒకటే అనిఅప్తై చేసిన కానీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు.



అ ం తే కా క ్ ం డా తక్షణమే ప్రభుత్వం స్పందించి, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, అర్హులైన ప్రతి యువకుడికి యూనిట్లు మంజూరు చేసి, బ్యాంక్ లోన్లు సబ్సిడీలు విడుదల చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.

# డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడిన హోటల్ యజమానులపై కేసులు నమోదు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా, సురక్ష ప్రతినిధి: ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్, ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు కెరమెరి మండలంలోని అన్ని హోటళు ॥, టిఫిన్ సెంటర్లు, దాబా హోటళ్లలో ఎస్సై మధుకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో మిస్పా దాబా (రాథోడ్ విక్రమ్), ఆద్య దాబా (రాథోడ్ సుదర్శన్), పద్మ టిఫిన్ సెంటర్ (ముజాంబిల్ సైద్), అగ్ర స్వీట్ హౌస్ (సనే చునిలాల్) లలో 4 డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నట్లు గుర్తించబడింది. ాగి ఎస్సై హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. ఎస్సై మాట్లాడుతూ, హోటళ్లు, దాభాలు, టిఫిన్ సెంటర్లలో కేవలం కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపార సంస్థలు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాల్సినట్లు ఆయన సూచించారు.



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు: అరిగెల నాగేశ్వరరావు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 17 ప్రజా జ్యోతి :** అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వరరావు సోమవారం తన నివాసంలో ముస్లిం సోదరులకు ఘన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ, "ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపడతారు. అటువంటి పవిత్ర సమయంలో వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం నాకు మహా పుణ్యకార్యం. గత 31 సంవత్సరాలుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాను. కులమతాలకు అతీతంగా అందరం కలసి ఉండాలి" అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పెంటయ్య, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ ప్రలాద్, బిజెపి నాయకులు సంతోష్, శ్రీకాంత్, శ్రీశైలం, మషిర్, అమర్ బీన్ అహ్మద్, నజీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలకవర్గం పలు తీర్మానాలు

**బోథ్, మార్చి 17 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు అధ్యతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో త్రాగునీరు ట్రాక్టర్ రిపేరింగ్ కల్వర్టు, డ్రైనేజీ లు నిర్మించుట గూర్చి పలు సమస్య ల చర్చించినట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ద్యాగాల గంగరాణి పంచాయతీ కార్యదర్శి నాజ్మీన్ బేగం వార్డు సభ్యులు వెల్మల నారాయణ, దేశం భీమాలింగు, కొట్నాక్ మహేష్ బీమరావు అనసూయ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు సోహెల్ అహ్మద్ అధ్యక్షతన నిరుపేదలకు కిట్లు పంపిణీ**







**మార్చ్ 17, సిర్పూర్(టి)నియో జకవర్గస్థాయి ప్రజాజ్యోతి ప్రతినిధి:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోహెల్ అహ్మద్ అధ్యక్షతన ఈరోజు సిర్పూర్(టి) మండల కేంద్రంలోని నిరుపేద లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన బట్టల కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక జీషాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్ లో 'దావత్-ఏ-ఇఫ్తార్,విందు' ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్,మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అన్ని వర్గాల ప్రజలు ముస్లిం మత పెద్దలు, యువత, పిల్లలు, ఎస్సై సురేష్,ఏఎస్ఐ రాములు,వివిధ కార్యాలయాల అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని ఈ సందర్భంగా పండ్లతో ఉపవాస దీక్షను విరమించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్ ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయడం ఒక మంచి పరిణామమని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్ అన్నారు. సోహెల్ అహ్మద్ మాట్లాడుతూ.. జిల్లాలో మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను వివరిస్తూ,మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించి విద్యాభి వృద్ధికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఎస్సై సురేష్ మాట్లాడు తూ.. కుల మతాలకు అతీతంగా అందరు కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందం గా ఉందని అన్నారు. ఇలాంటి సోదర భావమే సమాజానికి అవసరమని ఎస్ఐ సురేష్ తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేపడతారని అటువంటి పవిత్రమైన సమయం లో ఇఫ్తార్ విందు ఇవ్వడం పుణ్య కార్యంగా భావిస్తున్నామని అన్నారు. అదేవిధంగా కులమతా లకు అతీతంగా అందరం కలిసి మెలిసి ఉండాలన్నదే మా ఆకాంక్ష అని పేర్కొన్నారు. తమ పిలుపు మన్నించి ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు సోహెల్అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఇఫ్తార్- ఏ- దావత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామలసర్పంచులు,వార్డ్ మెంబర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్యాలయాల అధికారు లు,ముస్లిం మత పెద్దలు, యువత,పిల్లలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యా ధి టీకాల కార్యక్రమం ప్రారంభం



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి):** పశువుల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సా మూహిక ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్య క్రమాన్ని చేపట్టిందని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం తల మడుగు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో 8వ విద్యా జాతీయ ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్య క్రమాన్ని, అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సం దర్భంగా పశువులకు టీకాలు వేసే ప్రక్రియను స్వయంగా పరి శీలించి, కార్యాలయ ఆవరణ లో కలెక్టర్ మొక్కను నాటి నీ రు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జిల్లావ్యాప్తంగా ఉన్న 2,9 0,000 ఆవులు, 48,000 గేదె లకు ఈ నెల రోజుల పాటు సాగే ప్రత్యేక కార్యక్రమంలో టీకాలు వేయనున్నట్లు తెలి పారు. పశువులకు వచ్చే గాలి కుంటు వ్యాధి వల్ల పాడి రైతు లు ఆర్థికంగా నష్టపోయే ప్ర మాదం ఉందని, అందుకే రైతు లందరూ ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకుని తమ పశువులకు ఉచితంగా టీకా లు వేయించుకోవాలని ఆయ న కోరారు. ప్రచార రథం ద్వా రా పల్లెల్లో రైతులకు పూర్తి స్థా యిలో అవగాహన కల్పిస్తామ ని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ పశువైద్యశాల రికార్డు లను తనిఖీ చేసి, అందుబా టులో ఉన్న మందుల వివరా లను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నిరంతరం అందుబా టులో ఉండి సేవలు అందిం చాలని ఆదేశించారు. అనంత రం గ్రంథాలయాన్ని, గ్రామ పం చాయతీ కార్యాలయాన్ని సం దర్శించి సిబ్బందికి కలెక్టర్ ప లు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సం వర్ధక శాఖ అధికారి రామారా వు, డాక్టర్ లావణ్య, తహసి ల్దార్ రాజ్ మోహన్, రైతులు, గ్రామస్తులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా లోన్వెల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత

**మార్చి 17, ప్రజా జ్యోతి : సిర్పూర్(టి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని లోన్వెల్లి లో ఉన్న పీహెచ్సీ ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ నవత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మెగా మెగా హెల్త్ క్యాప్ నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ గిరీష్ జనరల్ మెడిసిన్, డాక్టర్ నవ్య శ్రీ ఎంఎస్,ఓబిఎస్ స్త్రీల వైద్య నిపుణురాలు (గైనకాలజిస్ట్) డాక్టర్ దేవేందర్ ఆర్థోపెడిక్, డాక్టర్ సాయి కిరణ్ పెడియేట్రిక్, డాక్టర్ విశాఖ ఆప్తాల్, పాల్గొని డాక్టర్ నవతతో కలిసి మెగా హెల్త్ క్యాంప్ లో 212మంది పేషంట్లను పరిశీలించి మందులను పంపిణీ చేసి ఆరోగ్య జాగ్రత్తలను సూచించారు. డిపార్ట్ వైస్ ఓపిడి అండ్ రెఫరాల్స్ 55 మంది పేషెంట్లను పరీక్షించగా ఒక పేషెంట్ ను రిఫర్ చేశారు. ఓబిజీ 26 మంది పేషంట్లను చికిత్స చేయగా 12 మందికి యుఎస్జి కి రిఫర్ చేశారు. ఆర్థోపె డిక్65మందిని పరీక్షించగా ఇద్దరి నీ రిఫర్ చేశారు. పడ్స్ 30 మంది పేషెంట్లనుచెకప్ చేయగా నలుగు రిని రిఫర్ చేశారు. ఆప్తాల్ 21 మంది పేషెంట్లను పరిశీలించి ఇద్దరినీ రిఫర్ చేశారు. డెంటల్ దంత సమస్యలతో బాధపడు తూ 15 మంది ఒకరిని రిఫర్ చేశామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనే పాలకవర్గ లక్ష్యం



**లోకేశ్వరం మార్చ్ 17 (ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే మా పాలకవర్గం ముందున్న లక్షమని సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న అన్నారు మంగళవారం రోజున 99 రోజుల ప్రజా పాలన పల్లె ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభను సర్పంచ్ జయలలిత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన పల్లె ప్రణాళిక ఓ బృహత్తర కార్యక్రమమని కొనియాడారు గ్రామసభ ఆమోదంతో వివిధ పనులకు శ్రీకారం చుడుతున్నామని ప్రతి ఒక్కరి బాధ్యతగా కంకణ బద్ధులై ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నచోట వడ్డెర కాలనీవాసులకు భీమన్న ఆలయం లో బోర్ వెయ్యాలని గ్రామసభ ఆమోదించారు మల్టీపర్పస్ వర్కర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో నిర్లక్ష్యం వహించిన వారిని ఉన్నత అధికారులకు నివేదించి తొలగించాలని నిర్ణయించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు ఉపసర్పంచ్ సాయినాథ్ ఐకెపి అధ్యక్షురాలు అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించడ మే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కార్పొరేట్ సో షల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్ర మంలో భాగంగా తాంసి మం డల కేంద్రంలోని ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిత్ర ఎన్జీఓ సహకారంతో ఏర్పాటు చేసిన రూ. 2 లక్షల విలువైన నూత న వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆసుపత్రిలో విభాగాలను పరిశీలించి, రోగులకు అందు తున్న వైద్యసేవలపై ఆరా తీ శారు. అనంతరం కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ లేబర్ రూమ్‌లో అవసరమైన టేబు ల్స్, స్ట్రెచర్లు, డిజిటల్ బీపీ అపారటస్, రోగుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను విరాళంగా అందించిన ఎస్బీఐ అధికారులకు, మిత్ర ఎన్జీఓ ప్ర తినిధులకు ప్రత్యేక ధన్య వా దాలు తెలిపారు. ప్రజలు చి న్నపాటి అనారోగ్య సమస్యల ను నిర్లక్ష్యం చేయకుండా వెం టనే సమీపంలోని ఆరోగ్య ఉ ప కేంద్రాలు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదిం చాలని సూచించారు. స కా లంలో వైద్యం చేయించు కోవ డం ద్వారా పెద్ద వ్యాధుల బా రిన పడకుండా ఉండవచ్చు న్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని, ప్రజలు ప్రభు త్వ వైద్య వ్యవస్థపై నమ్మకా న్ని పెంచుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ త్వరలోనే జి ల్లాలో ప్రతి మహిళకు 'హెల్త్ ప్రొఫైల్' తయారు చేయనున్న ట్లు కలెక్టర్ వెల్లడించారు. పీ హెచ్‌సీ, సబ్ సెంటర్ల స్థాయిలో ప్రతిరోజూ 50 మంది మహిళ లకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితి గతులను నమోదు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎ స్బిఐ రీజనల్ మేనేజర్ రామ చంద్ర రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మే నేజర్ ఉత్పల్ కుమార్, డీ ఎం హెచ్ఓ నరేందర్ రాథోడ్, త హసీల్దార్ లక్ష్మీ, ఎంపీడీఓ మో హన్ రెడ్డి, తాంసి బ్రాంచ్ మే నేజర్ శైలేష్, మైత్రి హోలిస్టిక్ హెల్త్ సొసైటీ లక్ష్మి రెడ్డి, డాక్టర్ శ్రావ్య వాణి, సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామస్తులు, తదితరులు పా ల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ కావాలి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 17 ,( ప్రజాజ్యోతి ):** వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో సమావేశ మందిరంలో నిర్వహించిన 'ఆత్మ' జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి కోసం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖలు సమన్వయంతో కార్యక్రమాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మత్స్య సంపద అభివృద్ధిపై దృష్టి సారించాలని, చేపల పెంపకం, నిల్వ, హార్వెస్టింగ్ అనంతరం చేపట్టాల్సిన ఆధునిక సాంకేతిక విధానాలపై రైతు సమూహాలు, మహిళా సంఘాలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దీంతో మత్స్య ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతుల్లో అవగాహన పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రతి శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ రూపొందించిన వీడియోలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, ప్రత్యక్ష నమూనాలు ప్రదర్శించాలని స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల కాలం వ్యవసాయ పరంగా కీలకమని, వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు. దప్రతి మండలంలో ఎంపీడీఓలు నాయకత్వ బాధ్యతలు చేపట్టి అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో త్వరలోనే 'కిసాన్ మేళా' నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేళాలో ప్రగతిశీల రైతులను ఆహ్వానించి వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్, రూఫ్‌టాప్ గార్డెనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని డీపీఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, మత్స్య శాఖ ఎడి రాజ నర్సయ్య, వెటర్నరీ అధికారి బాలిగ్ అహ్మద్, జెడ్పీ సీఈవో శంకర్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కోడద్ అభివృద్ధికి ఉద్యోగుల కృషి అభినందనీయం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి):** ఖోడద్ అభివృద్ధికి ఉద్యోగుల కృషి అభినందనీయమని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. మంగళవారం తలమడు గు మండలం ఖోడద్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసి న గ్రంథాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రా రంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ, గ్రామంలో విజ్ఞానాన్ని పంచేందుకు లైబ్ర రీని ఏర్పాటు చేయడంపై హ ర్షం వ్యక్తం చేశారు. గ్రామం నుండి ఎదిగిన ఉద్యోగులు తమ ప్రాంతంపై మమకారం తో ఇలాంటి సేవా కార్యక్రమా లు చేపట్టడం అభినందనీయ మని కొనియాడారు. తెలంగా ణ రాష్ట్రం 2047 నాటికి మూ డు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యం తో 'తెలంగాణ రైజింగ్ 2047' బ్లూప్రింట్‌ను సిద్ధం చేసిందని తెలిపారు. ఈ అభివృద్ధిలో గ్రా మాలు కీలక పాత్ర పోషించా లని, ముఖ్యంగా యువత తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుని రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలన్నా రు. ఉద్యోగాల కోసం సన్నద్ధ మయ్యే యువతకు ఈ గ్రంథా లయం ఎంతగానో ఉపయో గపడుతుందని ఆకాంక్షించా రు. సివిల్ సర్వీసెస్ వంటి కఠినమైన పరీక్షలను సాధిం చాలంటే పట్టుదల, సరైన ప్ర ణాళిక అవసరమని తన సొం త అనుభవాలను కలెక్టర్ యువతతో పంచుకున్నారు. గ్రామంలోని ఉద్యోగులంతా కలిసి యువతకు కెరీర్ గైడె న్స్, కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. యువత కేవ లం ప్రభుత్వ ఉద్యోగాలపైనే కాకుండా, స్టార్టప్‌లు, ఇన్నోవే షన్ రంగాల్లో కూడా రాణించా లని కోరారు. గ్రామ అభివృద్ధి కి తమ వంతు సహకారం అం దిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రా జ్ మోహన్, ఎంపీడీఓ శంకర్, గ్రామ ఉద్యోగుల సంఘం స భ్యులు వెంకట్, నర్సింలు, చంద్రారెడ్డి, అనిల్ రెడ్డి, స్వా మి, అశోక్, భోజారెడ్డి, గౌత మ్, గోవర్ధన్, లలిత, స్వామి, గ్రామ యువత, గ్రామస్తులు, గ్రంథాలయ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**



**ఖానాపూర్ మార్చ్ 17( ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములపై కొందరు వ్యక్తులు అక్రమంగా కన్నేసి నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిపై రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పొందిన పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఆక్రమణకు గురైన భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకుని పారిశ్రామిక శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, దానిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆక్రమణదారులపై కచ్చితంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ భూములపై ఆక్రమణలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో కోరారు.

# విద్య భవిష్యత్తును మార్చ గలదు



ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి): మారుమూల ఆదివాసి గిరిజ న గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరు గుపరచాలని, వైద్య సదుపా యాలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో మంగళవారం సిరి కొండ మండలంలోని కుంట గూడా గ్రామపంచాయతీ పరి ధిలోని పాలవాగు హామ్లెట్ లో ఆదివాసీలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో కుంటగూడా, పాలవాకు గ్రామాల 100 మం ది ప్రజలు పాల్గొని విజయవం తం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆదిలాబాద్ నుండి ని ష్ణాతులైన ప్రముఖ ప్రైవేటు వైద్యుల సహాయంతో నిర్వ హించారు. ఈ వైద్య శిబిరం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలని, నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. రక్తహీనతకై ఇప్ప పువ్వు ల డ్డూలను తినాలని సూచించారు. అభివృద్ధిని కోరుకునే వా రు సంఘవిద్రోహశక్తులకు దూ రంగా ఉండాలని, అలాంటి వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీసు అధికారు లకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయ డం, సేవించడం, చట్టరీత్య నేరమని, గంజాయి అలవా టు పడిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అం దజేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండిం చడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపా రు. యువత గ్రామాలను వది లి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగా లను సాధించి గ్రామాల పేరు ను, కీర్తి ప్రతిష్టలను పెంచేలా కష్టపడి చదవాలని సూచిం చారు. గ్రామంలో చదువు తు న్నటువంటి విద్యార్థులకు ఉ చి తంగా నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు.వైద్య శిబిరం నందు చికిత్సను అం దుకున్న బాధితులు ఎలాంటి అదనపు చికిత్స కై ఆదిలాబా ద్ లో ఉన్నత వైద్యానికి సిఫా ర్సు చేసినట్లయితే వారికి సరై న సదుపాయాలను కల్పిస్తా మని హామీ ఇచ్చారు. మంచి ఆహారా అలవాట్లను అలవ ర్చుకోవాలని, అన్నం తినడం తక్కువ చేసి, జొన్న లాంటి వాటిని తినడం అలవర్చుకోవాలని తెలిపారు. రోడ్డు భద్ర తా నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరిస్తూ డ్రంక్ అండ్ డ్రై వ్ చేయకుండా ఉండాలని ప్రా ణనష్టాన్ని తగ్గించేందుకు చే స్తున్న జిల్లా పోలీసుల కృషికి సహకరించాలని తెలిపారు. మొదటగా ఈ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన డానికి విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే లను గ్రామ ప్రజలు ఆదివాసి సాంప్రదాయాల డప్పు వైద్యా ల నడుమ ఘన స్వాగతం ప లికారు. తదుపరి కొమరం భీ మ్ చిత్రపటానికి నివాళుల ర్పించి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అదేవిధంగా ఆది వాసీలు తమ సాంప్రదాయా న్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ప్రజలు ఎ లాంటి వైద్య సేవలకైనా ప్రభు త్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు.

## నేడు పంచముఖ హనుమాన్ ఆలయంలో చతుర్థామాసో త్సవం



ఖానాపూర్ మార్చి 17( ప్రజా జ్యోతి ) : ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల పంచముఖ సంకట మోచన కార్యసిద్ధి పంచముఖ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో చతుర్థ మాస ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు సభ్యులు తుమ్మనపల్లి లక్ష్మణ్ ఎడ్ల రాజేశ్వర్ తోట హనుమంతు సింగ్ ప్రవీణ్ కుమార్లు ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోర్ ఆచార్యా ఆధ్వర్యంలో స్వామివారి అభిషేకంతో పాటు మరో వేద పండితులచే ప్రత్యేక పూజలు యజ్ఞ హోమాలు నిర్వహిస్తామన్నారు సంకట మోచన కార్యసిద్ధి పంచముఖ హనుమాన్ ఆలయం గత నాలుగు మాసాల క్రితం వేద శాస్త్ర యుక్తంగా ప్రతిష్ట చేయడం జరిగింది ఈ మేరకు సంవత్సరం పాటు ప్రతి నెల మాస ఉత్సవంలో భాగంగా బుధవారం పూర్వాభద్ర నక్షత్ర సందర్భంగా గ్రామ శాంతి సౌభాగ్యాల కోసం నిర్వహించడం జరిగే కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారు కృపకు పాత్రులై మధ్యాహ్నం 12 గంటలకు జరిగే అన్న దాన ప్రసాదాన్ని స్వీకరించి కృతజ్ఞులు అవ్వాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు



## సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

లోకేశ్వరం మార్చ్ 17( ప్రజా జ్యోతి) : లోకేశ్వర్ మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజున సర్పంచ్ దాడిగా జయలలిత ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ జయలలిత మాట్లాడుతూ వేసవికాలంలో ఉదయం 12 గంటల లోపే ఇండ్లలోకి చేరుకోవాలని సాయంత్రం 5 గంటల తర్వాతనే బయటకు వెళ్లాలని ఆమె ప్రజలకు సూచించారు వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండడంతో ఇబ్బందుల పాలు కావద్దని ఆమె ప్రజలను కోరారు ప్రజా పాలన ప్రగతి పల్లె ప్రణాళిక కార్యక్రమంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు ఉపసర్పంచ్ సాయినాథ్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నేరడిగొండ, మార్చి 17( ప్రజాజ్యోతి ): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి ( ఎఫ్ ఎం డి ) నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. వాడూర్ గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు మరియు వర్షాకాలం సమయంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నందున ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా పశువులను రక్షించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకా సదుపాయాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. ఇందులో పశువైద్య విస్తరణాధికారి వెంకన్న, అసిస్టెంట్ శివ ప్రసాద్, గోపాల మిత్ర కూన సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మతం మారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి): మతం మారిన ఆదివాసి గిరిజనులను తక్షణమే ఎస్టీ జాబి తా నుంచి తొలగించాలని డి మాండ్ చేస్తూ మే 23, 24, 25 తేదీలలో చలో ఢిల్లీ డిలిమినే షన్ మహా గర్జన నిర్వహించ నున్నట్లు ఆదివాసి గిరిజన నా యకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో ఆదివాసీ భవనంలో బోథ్ మండలం లోని ఆదివాసీ నా యకులు మతం మారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుం డి తొలగించాలని గిరిజన సు రక్ష మంచ్ తెలంగాణ ఆధ్వ ర్యంలో మే 23-24-25 తేదీల లో చలో ఢిల్లీ డిలీషన్ మ హాగర్జన కార్యక్రమన్ని విజయ వంతం చేయాలనీ పిలుపుని చ్చారు. అనంతరం చలో ఢిల్లీ మహాగర్జన కార్యక్రమం వాల్ పోస్టర్ లు, కరపత్రాలు ఆది వాసీ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్నాపూర్ రాయి సెంటర్ సార్మేడి ఆడేం భీంరా వ్, బాబేర సార్మేడి మడావి గంగారాం, నాయకపోడ్ సం ఘం నాయకులు రామేల్లి భోజన్న, కుర్మే రాజన్న ఆదివాసీ నాయకులు పంద్రం శంకర్, కనక అమృత్ రావు, తొడసం గోపాల్, మండాడి మోహన్, కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు, ఆదివాసీ రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు కోవా వెంకట్ రావు, మండాడి నాగోరావ్ మరియు వివిధ గ్రామాల పటేల్‌లు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకోవా లి

సిరికొండ, మార్చి 17, (ప్రజా జ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతి కోసం ఆర్థిక స్వావలంబన అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుసురం నీలాదేవి పిలుపునిచ్చారు. సిరికొండ మండలంలోని రాయి కూడా గ్రామంలో మంగళవారం నీలా దేవి మహిళా సమాఖ్య సంఘ భవనానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి మాట్లాడుతూ మహి ళలను అన్ని రంగాల్లో అభివృ ద్ధి పరచడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని,వాటిని ఏమాత్రం దుర్వినియోగం చేయకుండా మహిళలు సద్వినియోగం చే సుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ముందుగా గిరిజన మహిళలు అక్షరాస్యత సాధించాలని వా రి పిల్లలను తప్పకుండా చది వించాలని, మూఢనమ్మకాల కు దూరంగా ఉండాలని, సం స్కృతి సాంప్రదాయాలను కా పాడాలని పిలుపునిచ్చారు.

# చిట్ ఫండ్స్ పేరుతో మోసం చేసిన ఘరానా మోసగాడు అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి)** చిట్ ఫండ్స్ నడుపుతూ వందల సంఖ్యలో బాధితులను మోసం చేసిన ఘరానా మోసగాడిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. అక్షర చీట్ ఫండ్ ఎండి అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పేరాల శ్రీనివాసరావును అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయనపై 12 కేసులు నమోదయాయని 12 మందికి చెందిన 99 లక్షలు చెల్లించగా వారికి తిరిగి కోటి 11 లక్షలు ఇవ్వాల్సి ఉందని రాష్ట్రవ్యా ప్తంగా 96 చీటింగ్ కేసులు న మోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పెరాల శ్రీనివాసరావు (49) o/శీ భీమ్ రావు, ఎండి & చైర్మన్ అక్షర చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, వడ్డేపల్లి, హనుమ కొండ ను అరెస్టు చేసి రిమాం డ్ కు తరలించినట్లు వివరిం చారు. రాష్ట్రవ్యాప్తంగా వందల మందిని చిట్ ఫండ్స్ నడుపు తూ వందల మంది డిపాజిట్స్ కు డబ్బు తిరిగి చెల్లించకుం డా మోసం చేసి గత కొన్ని నెల లుగా తప్పించుకుంటూ తిరు గుతూ ఉన్న ఘరానా మోస గాడు పేరాల శ్రీనివాసరావును అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. నింది తుడు తన అక్షర చిట్ ఫండ్స్ సంస్థ ద్వారా ప్రజలను ఆకర్షిం చడానికి అధిక లాభాలు వస్తా యని నమ్మబలికి, రాష్ట్రంలో ని పలు ప్రాంతాల్లో చిట్ స్కీ ములు ప్రారంభించాడు. విశ్వ సనీయంగా కనిపించేలా కా ర్యాలయాలు ఏర్పాటు చేసి, ఏజెంట్ల ద్వారా ప్రజలను చిట్టీ ల్లో చేరేలా ప్రోత్సహించాడు. ఈ క్రమంలో ఆదిలాబాద్ జి




ల్లా సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వందల మంది డి పాజిటర్ల నుండి పెద్ద మొత్తం లో డబ్బులు సేకరించి, గడు వు వచ్చిన తరువాత డబ్బు లు తిరిగి చెల్లించకుండా మోసం చేశాడు. ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇ ప్పటివరకు 12 కేసులు నమో దు కాగా, బాధితులు రూ.99 లక్షలు చెల్లించగా వారికి సు మారు రూ.1.11 కోట్లు తిరిగి ఇవ్వాల్సి ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇదే తరహాలో రా ష్ట్రవ్యాప్తంగా 96 చీటింగ్ కేసు లు నమోదయ్యాయి. కేసులు నమోదు కావడంతో నిందితు డు గత ఆరు నెలలుగా పోలీ సులను తప్పించుకుంటూ ప రారీలో తిరుగుతున్నాడు. అ యితే పోలీసుల ప్రత్యేక బృం దం సాంకేతిక ఆధారాలు, గో ప్య సమాచారం ఆధారంగా నిందితుడిని గుర్తించి సోమ వారం అరెస్ట్ చేసి కోర్టులో హా జరు పరచగా రిమాండ్‌కు త రలించారు. నిందితుని వద్ద నుండి 5 మొబైల్ ఫోన్లను, ఒ క ఐపాడ్ ను, ఒక డొంగల్ ను స్వాధీనం చేసుకోవడం జరి గిందని తెలిపారు.

# కూరగాయల సాగును ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**నేరడిగొండ 17 మార్చి (ప్రజాజ్యోతి)::** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్వయంగా కూరగాయలు సాగు చేసుకునేలా ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,నేరడిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మరియు రైతులకు పోషకాహార భద్రత కల్పించే లక్ష్యంతో ఉచిత కూరగాయల మినీ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కూరగాయల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం ఇంటి వద్దే తోటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని, ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోల్ మమడ సర్పంచ్ తొడసం శంకర్, దర్భ



తండా సర్పంచ్ ఆడే సీతారాం, ఆత్మ డైరెక్టర్లు కుంట శంకర్, అందు సింగ్, భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, జాదవ్ కపిల్ దేవ్, వసంత్ రావు, సాబ్లె ప్రకాష్, వ్యవసాయ అధికారి కృష్ణవేణి ( ఏవో), ఉద్యాన శాఖ అధికారి భూమయ్య, ఏఈవోలు సౌజన్య, శ్యామ్ తదితరులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతం మారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**బోథ్, మార్చి 17 (ప్రజా జ్యోతి):** మతం మారిన గిరిజనులను ఎస్టి జాబితా నుండి తొలగించాలని మండల ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలోని ఆదివాసి భవన్ లో సమావేశమైన నాయకులు మాట్లాడుతూ గిరిజన సురక్ష మంచ్ తెలంగాణ ఆధ్వర్యంలో మే



23-24-25 తేదీలలో చలో ఢిల్లీ డిలీషన్ మహాగర్జన కార్యక్రమన్ని విజవంతం చేయాలనీ పిలునిచ్చారు. అలాగే చలో ఢిల్లీ మహాగర్జన కార్యక్రమం యొక్క పోస్టర్ కర పత్రాలను ఆవిష్కరించినట్టుగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్నాపూర్ రాయి సెంటర్ సర్మేడి ఆడేం భీంరావ్ బాబేర సర్మేడి మాడవి గంగారాం నాయకపోడ్ సంఘం నాయకులు రామేల్లి భోజన్న, కుర్మే రాజన్న ఆదివాసీ నాయకులు పంద్రం శంకర్ కనక అమృత్ రావు తొడసం గోపాల్ మండడి మోహన్ కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావు ఆదివాసీ రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు కోవా వెంకట్ రావు మండడి నాగోరావ్ మరియు వివిధ గ్రామాల పటేల్ లు ప్రజలు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్న పోతుగంటి నరేష్

**లక్ష్మణ చాంద, మార్చి 17 (ప్రజా జ్యోతి):** మండలంలోని పొట్టపెల్లి (కె) గ్రామ వాస్తవ్యులు కీ.శే. పోతుగంటి పెద్దోళ్ల రాములు గంగవ్వ దంపతుల మూడవ కుమారుడు పోతు గంటి నరేష్ కుమార్ రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రమణ పర్యవేక్షణలో విద్యా హక్కు చట్టం మరియు మహిళ సాధికారత పై దాని ప్రభావం అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించి నందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. నరేష్ కుమార్ ప్రస్తుతం నిర్మల్ మరియు మంచిర్యాల్ జిల్లాలలో జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యునిగా విధులు నిర్వహిస్తున్నారు. పి హెచ్ డి పరిశోధనలో తనకు సహకరించిన గురువులు, ప్రొఫెసర్లు, స్నేహితులు, బంధువులు మరియు కుటుంబ సభ్యులకు డాక్టర్ నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. సాధారణ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమైన తన విద్యా ప్రస్థానం నేడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందడం విశేషం. తమ గ్రామ వాసవి డాక్టరేట్ పట్టా అందు కున్నందుకు గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.



# అసైన్డ్ భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే పట్టాల రద్దు

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 17 ,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. తానూర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో సాగు చేయకుండా వాటిని ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా కొందరు మొరం వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను గుర్తించి, వారి పేరిట ఉన్న పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను అర్హులైన పేదలు సాగు నిమిత్తం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని ఇతరులకు విక్రయించడం లేదా వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.



# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 17,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె ఈ విషయం తెలిపారు. పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములపై కొందరు వ్యక్తులు అక్రమంగా కన్నేసి నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిపై రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పొందిన పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఆక్రమణకు గురైన భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకుని పారిశ్రామిక శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, దానిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# ఖానాపూర్ మాజీ శాసన స భ్యులు అజ్మీర గోవింద్ నాయ క్ అంత్యక్రియల్లో పాల్గొన్న బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ మా జీ శాసనసభ్యులు అజ్మీర గో విండ్ నాయక్ అంత్యక్రియల్లో మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూ క్యా జాన్సన్ నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకు లతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ భౌతిక కా యానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ గోవింద్ నా యక్ ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నిజమైన ప్రజానా యకుడని, ఖానాపూర్ నియో జకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయ మని పేర్కొన్నారు. వారి మృ తి ఉమ్మడి జిల్లా ప్రజలకు, రా జకీయ వర్గాలకు తీరని లోట ని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తె లియజేస్తూ, వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని భగవం తుని ప్రార్థించారు. గోవింద్ నా యక్ సేవలను ప్రజలు ఎప్పటి కీ గుర్తుంచుకుంటారని, ఆయ న ప్రజాసేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలి పారు.





## మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్కు శోకసముద్రంలో తుది వీడ్కోలు

**ఖానాపూర్ మార్చి 17( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ మృతి తీరనిలోటని పలువురు ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రులు బాధాతప్త హృదయంతో అన్నారు మంగళవారం దండేపల్లి మండలంలోని లింగాపూర్ స్వగ్రామంలో గోవింద్ నాయక్ మృతి దేహాన్ని చివరి చూపుగాచూడ్డానికి అనేకమంది ప్రముఖ రాజకీయ నేతలు హాజరయ్యారు మంగళవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఆయన సొంత చేనులో తన తల్లి సమాధి పక్కన తుది కార్యక్రమాలను నిర్వహించి కుటుంబ సభ్యులతో పాటు పలువురు నివాళులర్పించారు లింగాపూర్ గ్రామ ప్రాంతమంతా శోకసముద్రంతో మంగళవారం మునిగిపోయింది ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జోగురామన్న జీవన్ రెడ్డి మాజీ ఏపీపీఎస్ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు,రేఖా నాయక్ మాజీ కడం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లోక రాజేందర్ రెడ్డి అజ్మీర శ్యాం నాయక్ ఖానాపూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ భూక్య ఝాన్సన్ నాయక్ మాజీ ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణతో పాటు ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువూరుపార్టీల కతితంగా నాయకులు కార్యకర్తలతో పాటు శ్రేయోభిలాషులు మిత్రులు పాల్గొన్నారు గోవింద్ నాయక్ పాడే మోసి జాన్సన్ నాయక్ తన అభిమానాన్ని చాటుకున్నారు గోవింద్ నాయక్ సోదరులు బిజెపి నాయకులు అజ్మీర హరినాయక్ దగ్గరుండి కార్యక్రమాలన్నీ కొనసాగేలా కుటుంబసభ్యులతో పాటు పలువురి ప్రముఖులను అక్కున చేర్చుకొని రోదించారు మూడుసార్లు ఖానాపూర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన గోవింద్ నాయక్ శకం ముగిసిపోయింది

## ఆకస్మిక తనిఖీలు చేసిన,కలెక్టర్ ఎస్పీ



**సారంగాపూర్, మార్చి 17,ప్రజా జ్యోతి :** ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్,ఎస్పీ జానకి షర్మిల, మంగళవారం రోజు మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీని,అక్రమ మొరం తవ్వకాలను గూర్చి తనిఖీలు చేశారు.గ్యాస్ సరపరలో జాప్యం,భద్రతా ప్రమాణాల లోపాలపై ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు.వినియోగదారులు గోదాంకు రావలసిన అవసరం లేదని నిర్దిష్ట గడువులోగా గ్రామాలకు డోర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. జాప్యం జరుగుతే ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన మీపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలు గ్యాస్ గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపినారు.తదుపరి జాం గ్రామం లోని చెరువు లో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని తెలవడంతో అక్కడికి వెళ్లారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రజల అవసరాల మేరకు మొరం త్రవ్వకాలు చేపట్టాల్సి వచ్చినప్పుడు రెవిన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. మొరం,ఇసుక అక్రమ తవ్వకాలు చేసే వారిపై అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ రెవిన్యూ విభాగం, ఎమ్మార్వో సంధ్యారాణి, ఎస్సై శ్రీకాంత్ ,అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి విద్యార్థులకు ఢిల్లీ జూనియర్ కళాశాలలో ఉచిత కోచింగ్

**-ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి**




**నేరడిగొండ మార్చి 17( ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ఈనెల 23 నుంచి షార్ట్ టైం ఈఏపీసెట్ నీటిలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు ఢిల్లీ జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ లోని కొత్తపల్లి శివారులోని ఢిల్లీ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఈ ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నేర్చుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 955 062 6345, / 955 311 9911 , / 91000 35019 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

## కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఊ సురు తగులుతుంది

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రా మారావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 17, (ప్రజా జ్యోతి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెర వేర్చకుండా కాలయాపన చే స్తున్న కాంగ్రెస్ సర్కార్ కు రైతు ల ఊ సురు తగులుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రా మారావ్ పటేల్ అన్నారు.మం గళవారం హైదరాబాద్ లో అ సెంబ్లీ ఆవరణలో బిజెపి ఎ మ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో కలి సి నిరసన తెలిపిన సందర్భం గా అయన మాట్లాడారు. సం పూర్ణ రుణ మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రము లో పీఎం ఫసల్ భీమా యో జన అమలు చేయాలని డి మాండ్ చేశారు. ముధోల్ ని యోజకవర్గం లో మొక్క జొ న్న రైతులకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రై తుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బిజెపి పోరా టం చేస్తుందన్నారు.

